## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసు అధికారులు..



**తలకొండపల్లి,మే16(నేటి దర్శిని);**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వంశీ గౌడ్ అనే వ్యక్తి తన వివో కంపెనీ వై 21 మోడల్ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు.బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకున్నాడు. శనివారం ఎస్ హెచ్ఓ వి. జానకిరామ్ రెడ్డి సూచనల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ జాషువా సాంకేతిక ఆధారాలతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను గుర్తించి సదరు వ్యక్తికి ఎస్ హెచ్ఓ జానకిరామ్ రెడ్డి చేతుల మీదుగా అతనికి అప్పగించారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి వచ్చేలా చేసిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలను తెలియజేశారు.

## అంగన్వాడీలకు ఫోన్ల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ టి. చంద్రయ్య గౌడ్



**మిడ్జిల్, మే16( నేటి దర్శిని ప్రతినిధి ):**
మిడ్జిల్ మండలంలోని వాడియాల గ్రామంలో మెరుగైన సేవల కోసం అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ టి. చంద్ర గౌడ్ చేతుల మీదుగా అంగన్వాడి టీచర్లకు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు

## డెంగ్యూ పై అవగాహన ర్యాలీ..



**ఆమనగల్లు,మే16(నేటి దర్శిని):**
ఆమనగల్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రతి శుక్రవారం "ఫ్రైడేబిడ్రైడే"గా పాటించాలని డాక్టర్ నాగరాజు సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ తిరుపతిరెడ్డి,గుజ్జరి శ్రీనివాసులు,ఆశ వర్కర్లు ,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం..



**ఆమనగల్లు,మే16(నేటి దర్శిని);**
కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్,ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని హైదరాబాద్‌బి శ్రీశైలం జాతీయ రహదారిపై డీజిల్, పెట్రోల్ ధరల పెంపునకు నిరసనగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, మోదీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యావసరాల ధరలతో పాటు డీజిల్ పెట్రోల్ నిరంతరం అడ్డగోలుగా ధరలను పెంచుతూ ప్రజలపై భారం మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకపక్క నిత్యావసర వస్తువులు పెరగటం, నిరంతరం ఇంధన ధరలు పెరుగుతున్నందున ఇందర ధరల వల్ల సామాన్య ప్రజల జీవనం తీవ్రంగా దెబ్బతింటుందని కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటాలు ఆడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్,పట్టణ అధ్యక్షుడు మా మానయ్య,యాట నరసింహ,అవ్వారి శివలింగం,ఐఎన్ టియు సిజిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, ఆదివాసి నాయకుడు కృష్ణా నాయక్,హాలీం,ఫరీద్, మహేష్,రాజేష్, శ్రీను,కుమార్, శివ,తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో దారుణం యువతిని కత్తితో పొడిచి చంపిన యువకుడు

- యువకుడిని పట్టుకొని చితకబాదిన స్థానికులు యువకుడి పరిస్థితి విషమం
- గత కొంతకాలంగా యువతిని వేధిస్తున్న హైదరాబాద్ కు చెందిన యువకుడు





రక్తపు మడుగులో వైష్ణవి

**మిడ్జిల్, మే16, (నేటి దర్శి ప్రతినిధి):**
జడ్చర్ల మున్సిపాలిటీలో దారుణం చోటుచేసుకుంది ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు డ్యూటీ నుండి ఇంటికి వెళ్తున్న యువతని అతి కిరాతకంగా కత్తితో దాడి చేసి హత్య చేసిన యువకుడు యువకుడిని పట్టుకొని స్థానికులు చితకబాదాడంతో అతని పరిస్థితి విషమంగా ఉంది తీవ్రంగా గాయపడిన యువకుడిని జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతానికి చెందిన వైష్ణవి 22 పోలేపల్లి సజీలోని ఎస్వీకేయం పాఠశాలలో విధులు నిర్వహిస్తుంది ఈ క్రమంలోనే గత కొంతకాలంగా హైదరాబాద్ కు చెందిన రామచందర్ అనే యువకుడు వేధిస్తున్నాడని గుర్తురాలి చెల్లెలు తెలిపింది ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం వైష్ణవి తన విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా యువతీ ఇంటి సమీపంలో కాచుకుని కూర్చున్న యువకుడు తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతిపై ఒక్కసారిగా దాడి చేసి గొంతు కడుపుపై పొడవడంతో యువతి తీవ్ర రక్త స్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది ఇది గమనించిన స్థానికులు పారిపోతున్న యువకుడిని పట్టుకొని తీవ్రంగా చితక బాధడంతో అతని పరిస్థితి కూడా విషమంగా మారింది విషయం తెలుసుకున్న జడ్చర్ల పోలీసులు తీవ్రంగా గాయపడిన యువకుడిని జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయికి చేరేలా అధికారులు పని చేయాలి: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

- దిశ సమావేశంలో జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష
- బ్యాంకు రుణాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో పారదర్శకత అవసరం: ఎంపీ











**రంగారెడ్డి, మే 16 (నేటి దర్శిని):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేలా జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ ఛైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు.శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో ఆయన పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవన, మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, గృహ నిర్మాణం, అటవీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ తదితర శాఖల అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై సంబంధిత శాఖల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో ప్రత్యేక సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా చూడడంతో పాటు పిల్లలకు పోషకాహారం, గుడ్లు, పాలు అందించాలని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించిన ఎంపీ, జిల్లాలో అక్రమ మైనింగ్‌ను కట్టడి చేయాలని మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. స్థానిక మత్స్యకారులకు శిక్షణతో పాటు అవసరమైన వలలను అందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే బ్యాంకు రుణాల మంజూరులో నిర్లక్ష్యం వద్దని, ముద్ర, విశ్వకర్మ వంటి పథకాల కింద దరఖాస్తు చేసుకున్న వారికి సత్వర రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలని, మరమ్మతులు అవసరమైన చోట వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పాడి ఉత్పత్తి పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు.దిశ కమిటీ సభ్యులు జిల్లాలో పశువైద్య సేవలు సక్రమంగా అందడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ గోపాలమిత్ర పథకం కింద అధికారులు అందుబాటులో ఉండి పశువులకు సత్వర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కొమ్మిశెట్టి కిరణ్మయి, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే మోడీ సర్కారు లక్ష్యం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి




**మిడ్జిల్,మే 16, (నేటి దర్శని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో)**
రైతు సంక్షేమమే లక్ష్యంగా కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ పనిచేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ లో మరోసారి పంటలకు మద్దతు ధర పెంచి నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని అన్నారు. మద్దతు ధర పెంపుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.రైతు పండించిన పంట కు లాభదాయకమైన గిట్టుబాటు ధరను అందించడమే కాకుండా రైతు ఆదాయ భద్రతను పటిష్టం చేస్తుందని అన్నారు.దేశ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు.రైతు సంక్షేమానికి కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# బోర్ గుంతలో పడిన మనవడు..

## ● రక్షించబోయి తాత దుర్మరణం







**మిర్యాలగూడ, మే 16 (నేటి దర్శిని):**
మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. బోర్‌బావిలో పడిన మనవడిని కాపాడే ప్రయత్నంలో తాత ప్రాణాలు కోల్పోగా, మనవడు ప్రాణాలతో బయటపడిన సంఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామానికి చెందిన కంటు వెంకన్నకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శనివారం తన పెద్ద కుమార్తె కుమారుడు, 7 ఏళ్ల హేమంష్‌ను పొలం వద్దకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో వెంకన్న మోటార్ స్టార్టర్ తీసే పనిలో ఉండగా, సమీపంలోని సుమారు 15 అడుగుల లోతైన బోర్ గుంతలో చిన్నారి హేమంష్ ప్రమాదవశాత్తు పడిపోయాడు.మనవడు పడిపోవడాన్ని గమనించిన వెంకన్న వెంటనే అతడిని కాపాడేందుకు బోర్ గుంతలోకి వంగి ప్రయత్నించగా, అదుపుతప్పి తానే కూడా లోపల పడిపోయాడు. అక్కడే ఉన్న మరో చిన్నారి భయంతో రోడ్డుపైకి వచ్చి ఏడుస్తుండటాన్ని గమనించిన స్థానికులు విషయం తెలుసుకుని వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికులు తీవ్రంగా శ్రమించి వెంకన్నను బయటికి తీశారు. అయితే అప్పటికే సుమారు అరగంట గడవడంతో ఆయన మృతి చెందినట్లు గుర్తించారు. అనంతరం చిన్నారి హేమంష్‌ను కూడా బయటికి తీసి ప్రాణాలతో రక్షించారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది నల్లగాంతుల గిరి, అబ్రా కుమార్‌లు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని, బోర్‌బావి వద్ద నుంచి అంబులెన్స్ వరకు స్ట్రెక్చర్ సహాయంతో ఆక్సిజన్ అందిస్తూ చిన్నారికి అత్యవసర చికిత్స అందించారు. అనంతరం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో యాదగిరిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పిఎసిఎస్ గోదామును పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్





**మిడ్జిల్, మే 16, (నేటి దర్శిని ప్రతినిధి ):**
వర్షాల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం రవాణాకు వెంటనే ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం మిడ్జిల్ మండలంలోని పిఎసిఎస్ గోదామును తహసిల్దార్ , ఎంపీడీవో తో కలిసి పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు తమ పంట దిగుబడిని తరలించేందుకు వాహనాల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మధుసూదన్ నాయక్ కాంట్రాక్టర్ మార్క్ పేడ్ జిల్లా మేనేజర్ తో చర్చించి అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతుల దాన్యం తడవకుండా వెంటనే వాహనాల సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన సమీపంలోని నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం నిర్వహణ విధానాలను పరిశీలించారు నర్సరీ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో బాల్రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.....


# శనిత్రయోదశి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రత్యేక పూజలు

## ● కుటుంబ సమేతంగా శని పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కర్మన్‌ఘాట్ మే 16 (నేటి దర్శిని):**
శనిత్రయోదశి సందర్భంగా ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి శనీశ్వర ఆలయంలో ప్రత్యేక శని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త మధుసాగర్, మల్లేష్ గౌడ్, అభినవ్ సాగర్, అర్చకులు శంకర్ శర్మ, అంబప్రసాద్, చంద్రకాంత్ శర్మ, ముత్యాల శర్మ, శ్రవణ్, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ సమస్యలపై జేజమ్మకు వినతిపత్రం





## ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, బార్ అసోసియేషన్ ప్రతినిధుల భేటీ

**మిడ్జిల్, మే 16 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
మహబూబ్‌నగర్‌లోని బీజేపీ క్యాంప్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు జేజమ్మ డీకే అరుణని ఆత్మకూర్ టౌన్ మరియు రూరల్ బీజేపీ అధ్యక్షులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి ఆత్మకూర్ ప్రాంత సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆత్మకూర్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీకే రాములు తమ మిత్రబృందంతో కలిసి అరుణమ్మ గారిని ప్రత్యేకంగా కలిసి పలు ప్రజా సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జేజమ్మ డీకే అరుణ దాదాపు గంటకు పైగా సమయం కేటాయించి ఆత్మకూర్ ప్రాంత సమస్యలపై పూర్తి వివరాలు సేకరించారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే సంబంధిత ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఎంపీ నిధులు మంజూరు చేసి పరిష్కార మార్గాలు చూపుతానని హామీ ఇచ్చారు.

# జైశ్రీరామ్ సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం



**కొత్తపేట, మే16 (నేటి దర్శిని):**
జైశ్రీరామ్ సేవాసమితి అధ్యక్షులు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని మోహన్ నగర్ లో శనివారం నాడు అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఠాగూర్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడ అమావాస్య సందర్భంగా అన్నదాన నిర్మిస్తున్నామని అన్నారు. ఈ అమావాస్య రోజు అన్నదానం చేస్తే ఎంతో మంచిదని పుణ్యమని ప్రజలకు సేవ చేయడం ఆకలితో ఉన్నవారికి అన్నదానం అందించడం అనేది అత్యున్నతమైన పుణ్యకార్యం అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా పాల్గొన్నట్లు తెలిపారు. ఇదేవిధంగా ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం చేస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వగ్గుల సుందర నారాయణ, సంగ్రామ్, రాజ్ కుమార్ ఠాగూర్, చరణ్, బిజెపి నాయకులు స్థానిక కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ భారీ నిరసన

## ● ఎంఆర్వోకు వినతిపత్రం అందజేత




**చింతపల్లి, మే 16 నేటి దర్శిని :**
కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం చింతపల్లి మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందన్నారు. ఎన్నికల సమయంలో ధరలు పెంచబోమని హామీలు ఇచ్చి, ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచుతూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బుద్ధిని అంజలిరావు, మండల కార్యవర్గ సభ్యులు వేముల బుచ్చయ్య, ఎస్కే శంషుద్దీన్, యువజన నాయకులు మిడిదొడ్డి రామకృష్ణ, గండిపల్లి జితేంద్ర, గ్రామ శాఖ కార్యదర్శులు పీకే మల్లేపల్లి, అయితపాక సైదులు, గనిపల్లి జితేంద్ర, వర్కల వింజమూరు, నరసింహ వింజమూరు, యాచారం శ్రీశైలం, కురుమేడు కృష్ణయ్య, గడియ గౌరారం బాలమల్లేష్, ఈద కుష్టోపరు, ఇస్లావత్ పాప, ముద్దం దశరథం, పోలోటి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

## ● తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం మే 16 ( నేటి దర్శిని ) :**
దేశవ్యాప్తంగా శుక్రవారం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై రూ. 3 రూపాయలు పెంచడం అత్యంత దారుణమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 16వ వార్డు తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో తిరిగి ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ పై లీటరుకు మూడు రూపాయలు అదనంగా పెంచి, కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్న రాబోయే రోజుల్లో దేశంలో పెట్రోల్, డీజల్ ధరలు ఏమాత్రం పెంచబోమని ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రధాన నరేంద్రమోడీ మాట ఇచ్చారని, మరి ఇప్పుడు ఓట్ల కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎన్నికల ముగిసి మూడు వారాలైనా కాకనే ఒక్కసారిగా పెట్రోల్ డీజిల్ పై అధిక ధరలు పెంచి దేశ ప్రజలను మోసగించడం తగదన్నారు. పెట్రోల్, డీజిల్ పెరగటం వల్ల నిత్యవసర సరుకులు కూడా పెరిగే అవకాశం ఉందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడం వల్ల సామాన్య ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారని వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

# రైతులను నిలువునా ముంచిన ప్రభుత్వం

## ● బిఆర్ఎస్ నాయకుడు గంజి కృష్ణ



**మిడ్జిల్, మే 16, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో)**
రైతులు ఆరుగాలం పండించిన పంట మార్కెట్కు తీసుకొచ్చి అమ్ముకుందామన్న క్రమంలో శనివారం అకాల వర్షాల వల్ల మొక్కజొన్న పంట మొత్తం తడిసి ముద్ద అయిపోయింది జడ్చర్ల వ్యవసాయ మార్కెట్లో కాల వర్షం పట్ల రైతుల పండించిన పంట వర్షంలో తడిసి ముద్ద అవుతుంటే రైతు కంట కన్నీరు కారుస్తూ నిస్సహాయ స్థితిలో ఉన్న రైతును చూసి ప్రతి ఒక్కరి మనసు కలిసి వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ప్రజలను ఆదుకుంటామని అవినీతి చేయమని రైతులకు మేలు చేస్తామని ఇటీవల చిలక పలుకులు పలికిన కాంగ్రెస్ నాయకులు శనివారం రోజు అకాల వర్షం పట్ల తడిసి ముద్ద అయినా మొక్కజొన్న పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని మిడ్జిల్ బిఆర్ఎస్ నాయకుడు గంజి కృష్ణ కోరారు రైతు లేనిదే రాజ్యం లేదని రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని ప్రగల్బాలు పలికిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోకపోతే బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

